రాష్ట్రస్థాయి పోటీలకు తరలిన క్రీడాకారులు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు తరలిన క్రీడాకారులు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 15 : వికారాబాద్ జిల్లా తాండూర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి 68వ ఎస్‌జీఎఫ్ క్రీడలకు ఉమ్మడి పాలమూరు ఖోఖో జిల్లా జట్టు శుక్రవారం కల్వకుర్తి నుంచి తరలినట్లు కోచ్ మేనేజర్లు పీడీలు పురన్‌చంద్, సత్యనారాయణ, పీఈటీ రమేశ్ తెలిపారు. ఇటీవల తాండ్రలో నిర్వహించిన బాలబాలికల ఖోఖో టోర్నమెంట్ నిర్వహించగా జిల్లా జట్టు ప్రథమస్థానంలో నిలవడంతో వారిని రాష్ట్రస్థాయి పాల్గొనేందుకు క్రీడాకారులను సెలక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు తాండ్రకు చెందిన ఆశాదీప్‌రెడ్డి స్పోర్ట్స్ డ్రస్‌లను అందజేశారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను కనబర్చాలని ఆయన ఆకాంక్షించారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

సీనియర్ సిటిజన్‌లకు చాక్లెట్లు పంచుతున్న డీఎం

కల్వకుర్తి రూరల్, నవంబర్ 15 : ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, క్షేమదాయకమని ప్రయాణికులు ప్రైవేట్ వాహనాల్లో ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని డీఎం సుభాషిణి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, వ్యాపారులు, ఉద్యోగుల నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. కల్వకుర్తి నుంచి పాలమూరుకు ఉదయం సాయంత్రం ఎక్స్‌ప్రెస్ సర్వీస్ నడపాలని కోరగా పరిశీస్తామన్నారు. అంతకుముందు బస్టాండ్‌లో కర్టసీ డే నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ స్వేతా ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

అచ్చంపేట టౌన్, నవంబర్ 15 :11కేవీ మరమ్మతుల కారణంగా అచ్చంపేట పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఆంజనేయులు ప్రకటనలో తెలిపారు. పట్టణంలో వెంకటేశ్వరకాలనీ, శ్రీనగర్‌కాలనీ, వినాయకనగర్, ఆదర్శనగర్, లింగాలరోడ్డు, ఉట్లకోనేరు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఇందిరానగర్, మహేంద్రనగర్, పెద్దమ్మగుడి, గోకుల్‌నగర్, టంగాపూర్ చింతల్ బస్తీ ఏరియాలలో, గుంపన్‌పల్లి, చౌటపల్లిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, టీచర్స్‌కాలనీ, కన్యకాపరమేశ్వరిటెంపుల్, రాంనగర్‌కాలనీ, పల్కపల్లి రోడ్డు, లక్ష్మి టాకీస్, ఆర్డీవో కార్యాలయం, ఉప్పునుంతల రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్, వెజిటబుల్ మార్కెట్, వ్యవసాయ మార్కెట్, సాయినగర్, సాయిరాం టాకీస్, జూబ్లీనగర్, వై-జంక్షన్, అటవీ కార్యాలయం, డబల్‌బెడ్రూం, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, వలపట్ల, శ్రీరాంనగర్, రాజీవ్ నగర్ కాలనీల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు, రైతులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ప్రమాదబీమా బాండ్ల పంపిణీ

ప్రమాదబీమా బాండ్లను పంపిణీ చేస్తున్న అధికారులు

అమ్రాబాద్, నవంబర్ 15 : మండలంలోని మన్ననూర్‌లో పర్యాటక వనమాలి ఆవరణలో అటవీశాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులకు వనరక్షక్ సేవాసమితి ఏజెన్సీ ద్వారా ప్రమాదబీమా బాండ్లను జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్‌గోపిడి శుక్రవారం పంపిణీ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులకు ప్రమాదం సంభవించినప్పుడు దవాఖాన ఖర్చులకు రూ.2లక్షల, ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.10లక్షలు బీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ అధికారులు తిరుమలరావు, రామ్మూర్తి, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు యోగి ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న వార్డెన్ శివయ్య

లింగాల, నవంబర్ 15 : స్థానిక బీసీవసతి గృహానికి చెందిన యోగి వాలీబాల్ 9వ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వార్డెన్ శివయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. యోగి వాలీబాల్ లో ప్రతిభకనబర్చారు. అదేవిధంగా ఖోఖో విభాగంలో వెంకటేశ్, శివస్వామి, ప్రేమ్‌కుమార్ ద్వితీయస్థానంలో నిలిచినట్లు తెలిపారు.

గ్రూప్-4 ఉద్యోగాలకు అన్నాచెల్లెళ్ల ఎంపిక

అన్నాచెల్లెలు శ్రీకాంత్, లలిత

వెల్దండ, నవంబర్ 15 : మండలంలోని రాచూర్‌కు చెందిన శ్రీకాంత్, లలిత అన్నాచెల్లెలు ఇద్దరూ ఒకేసారి గ్రూప్-4 ఉద్యోగాలు సాధించారు. శుక్రవారం వెలువడిన గ్రూప్-4 పలితాల్లో అన్నాచెల్లెలు ఇద్దరు సత్తాచాటి ఉద్యోగాలు సాధించారు. స్వరూప, వెంకటయ్య దంపతుల కూతురు, కుమారుడు ఉద్యోగాలు సాధించడంతో పలువురు అభినందించారు. వెంకటయ్య మెకానిక్ పని చేస్తూ పిలల్లను చదివించారు.

నల్లబెల్లం పట్టివేత

నాగర్‌కర్నూల్, నవంబర్ 15 : అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, ఆలంను అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించి పట్టుకున్నారు. సారా తయారీకి 600కిలోలబెల్లం, 50కిలోల ఆలంను కొల్లాపూర్ నుంచి వ్యాన్‌లో తరలిస్తుండగా, తెలకపల్లి మండలం వట్టిపల్లిలో పట్టుకున్నట్లు సీఐ రాజ్యలక్ష్మి తెలిపారు. వాహనాన్ని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.

NT-338958-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఆరనీకుమా ఈదీపం.. కార్తీకదీపం

వెల్దండ, నవంబర్ 15 : మండలంలోని గుండాలలో అంబరామలింగేశ్వర స్వామిభక్తులతో కిక్కిరిసింది. గుండంలో స్నానాలు ఆచరించి శివ పార్వతులను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణయ్య, శివకుమార్, సంతోష్, సిబ్బంది కిషన్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, పర్వత్‌రెడ్డి ఉన్నారు.

వంగూరులో..

వంగూరు, నవంబర్ 15 : మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం కార్తీకపౌర్ణమిని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గెల్వలాంబమాత ఆలయంలో, డిండిచింతపల్లి శివాలయంలో, పోతారెడ్డిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో, రంగాపూర్ గంగా భవాని ఆలయంలో భక్తులు హాజరై పూజలు చేశారు.

చారకొండలో..

చారకొండ, నవంబర్ 15 : మండలంలోని కార్తీక పౌర్ణమి ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో సత్యనారాయణ వత్రాలు, రుద్రాభిషేకం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ రాముశర్మ, ఈవో ఆంజనేయులు, మేనేజర్ నిరంజన్, అర్చకులు మురళీధర్‌శర్మ, లక్ష్మణ్‌శర్మ, వేణుశర్మ పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, నవంబర్ 15 : ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమి మహిళభక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని దీపారాధనలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో సత్యానారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో కోటిదీపోత్సవం

అచ్చంపేట టౌన్, నవంబర్ 15 : పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో కోటి దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయఅధ్యక్షుడు చంద్రశేఖర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఒక్కొక్క భక్తుని దగ్గర 10వేలఒత్తులతో దీపాలను వెలిగించారు.

బల్మూర్‌లో..

బల్మూరు, నవంబర్ 15 : కార్తీకపౌర్ణమిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్రతాలు, నోములు నిర్వహించారు. మండలంలోని అనంతవరంలో ఎల్లమ్మ నాటకాన్ని వేశారు.

శైవక్షేత్రాల్లో కార్తీకశోభ

అమ్రాబాద్, నవంబర్ 15 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో శైవక్షేత్రాలలో కార్తీకపౌర్ణమి భక్తులు దీపాలను వెలిగించి శివకేశవులను దర్శించుకున్నారు. అమరేశ్వర ఆలయం, మన్ననూర్ లింగమయ్య, పదర మండలంలోని మద్దిమడుగుక్షేత్రాలలో దీపాలను వెలిగించారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, నవంబర్ 15 : కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. కేదారేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాలను వెలిగించి సత్యనారాయణవ్రతం చేశారు.

రద్దీగా పాతాళ గంగ పుష్కరఘాట్

దోమలపెంట, నవంబర్ 15 : మండలంలోని పాతాళ గంగ వద్ద భక్తులతో కిటకిట లాడింది. పుష్కరఘాట్ వద్ద భక్తులు పుణ్యస్నానాలు అచరించి శివాలయంలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. దోమలపెంట, ఈగలపెంట, పాతాళగంగలో భక్తులతో వివిధ జిల్లాల నుంచి శ్రీశైలం వెళ్లే రహదారులు రద్దీగా మారాయి.

లింగాలలో..

లింగాల, నవంబర్ 15 : మండలంలో శుక్రవారం కార్తీకపౌర్ణమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కోదండరామాలయంలో ఉపవాస దీక్షలు చేపట్టి సత్యనారాయణవ్రతం, శివుడికి అభిషేకాలు నిర్వహించారు. కోమటికుంటలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, నవంబర్ 15 : మండల కేంద్రంతోపాటు మండలపలు గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నోములతోపాటు వ్రతాలను భక్తులను ఆచరించారు. దీపాలను వెలగించి మొక్కులు తీర్చుకున్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

బిజినేపల్లి, నవంబర్ 15 : మండలంలోని పాలెం శ్రీఅలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. అనంతరం అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కార్యక్రమంలో రామానుజాచార్యులు, జయంత్ ఉన్నారు.

తాడూరులో..

తాడూరు, నవంబర్ 15 : మండలంలలోని పౌర్ణమిని పురస్కరించుకొని పూజలు చేశారు. సిర్సవాడ లక్ష్మీనరసింహస్వా మి ఆలయంలో అన్నప్రసాదాలను అందజేశారు. దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, నవంబర్ 15 : మండలంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. అప్పాజిపల్లిలో శ్రీ లక్ష్మీనారసింహ ఆలయంలో కోటిదీపోత్సవాన్ని నిర్వహించారు.

కిక్కిరిసిన సోమశిల

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 15 : మండలంలోని సోమశిల సోమేశ్వరస్వామి ఆలయంలో భక్తులతో కిటకిట లాడిం ది. మహిళలు స్నానాలు ఆచరించి లింగేశ్వరస్వామిని దర్శంచుకొని పూజ లు చేశారు.

అచ్చంపేట : వాసవి టెంపుల్ ప్రాంగణంలో కోటి దీపోత్సవంలో భక్తులు దీపాలు వెలిగిస్తున్న దృశ్య ం

వెల్దండ : గుండాల ఆలయంలో..

సిరుసనగండ్లలో సత్యనారాయణ వత్రంతో భక్తులు



పెంట్లవెల్లిలో : దీపారాధన చేస్తున్న భక్తులు

నాగర్‌కర్నూల్‌లో సామూహిక వ్రతంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా సామూహిక వ్రతాలు

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 15 : జిల్లా కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం సత్యనారాయణస్వామికి సామూహిక వ్రతాలు నిర్వహించారు.

అమ్రాబాద్ దీపాలు వెలిగిస్తున్న మహిళలు

షిరిడిసాయి ఆలయంలో..

భక్తులతో రద్దీగా ఉన్న పుష్కరఘాట్

అప్పాజిపల్లి ఆలయంలో...

ఉప్పునుంతలలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

సిర్సవాడ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో..

వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

లింగాలలో హారతి ఇస్తున్న మహిళలు

పెంట్లవెల్లి, నవంబర్ 15 : మండల కేంద్రంలోని సాయి నాథుడి ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా శుక్రవారం పూజలు చేశారు. మహిళలు దీపాలను వెలిగించారు.

18న బీసీ కమిషన్ చైర్మన్ పర్యటన

నాగర్‌కర్నూల్, నవంబర్ 15 : వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో ఈనెల 18న మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో సమావేశం కానున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బృందం సభ్యులకు అభిప్రాయాలను తెలియజేసేందుకు మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకోవాలని కోరారు. జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు.

గాయపడిన యువకులకు పరామర్శ

వెల్దండ, నవంబర్ 15 : మండలకేంద్రానికి చెందిన కొండపల్లి రమేశ్, వాణరాశి రమేశ్ ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. దీంతో స్థానిక ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ వారిని శుక్రవారం ఆసుపత్రిలో పరామర్శించారు. ఆయనవెంట రషీద్, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

పేదలకు సేవ చేయడంతోనే తృప్తి

చారకొండ, నవంబర్ 15 : పేదలకు తనవంతుగా సేవా కార్యక్రమాలు చేయడంతోనే తృప్తిగా ఉంటుందని మండలకేంద్రానికి చెందిన వైద్యుడు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కార్తీకపౌర్ణమి పురస్కరించుకోని శ్రీశైలం మల్లికార్జునస్వామి పుణ్యక్షేత్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైద్యులు కృష్ణ, పద్మశాలి సంస్థ కార్యనిర్వాహకులు కాశీనాథ్, పద్మశాలి అధ్యక్షుడు సూర్యనారాయణ, శ్రీధర్,పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

శింగవరంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు,నాయకులు

పెంట్లవెల్లి, నవంబర్ 15 : మండలంలోని శింగవరంలో శుక్రవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం గౌస్ మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని సూచించారు.

తాడూరులో..

తాడూరు, నవంబర్ 15 : వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ రాంచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆకునెల్లికుదురులో సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- ఘనంగా బిర్సాముండా జయంతి

గిరిజన మహానుబావులకు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 15 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. బీహార్‌లోని జాముయ్‌లో ప్రధానిమోదీ బిర్సా ముండాపేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమ ప్రత్యేక ప్రసారాన్ని కలెక్టర్‌తోపాటు జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఫిరంగి, నోడల్ అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి సీతారాంనాయక్, ఆదివాసి నాయకులు, మహిళలు, విద్యార్థులు వీక్షించారు.అంతకుముందు కలెక్టర్ సంతోష్ కొమురంభీమ్, బిర్సాముండా, రాంజీగోండుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గిరిజన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా

అచ్చంపేట రూరల్, నవంబర్ 15 : గిరిజన ఆరాధ్యదైవం బిర్సాముండా అని ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఏటీఎల్ రామ్మోహన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైటర్లు నవీన్, శ్రీనివాసులు, చెన్నకేశవులు, సురేంద్ర, శివరాం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వనవాసి కల్యాణ పరిషత్ నిర్వాహకుడు అశోక్‌రెడ్డి, యాదగిరి, పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, నవంబర్ 15 : మండలంలోని గుండాలలో ఏకలవ్య గురుకుల పాఠశాలలో శుక్రవారం బిర్సాముండా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు గుండాల గ్రామప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్, అధ్యాపకులు సుమన్, భాస్కర్, రీనా గ్రామస్తులు పర్వత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి విద్యార్థులు ఉన్నారు.

అచ్చంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

ఉత్సాహంగా క్రీడా పోటీలు

నాగర్‌కర్నూల్, నవంబర్ 15 : రాష్ట్ర బీసీ కమిషన్ వెల్ఫేర్ ఆదేశానుసారం జిల్లా బీసీ డెవలప్‌మెంట్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో జిల్లాలోని 28 వసతిగృహాల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. సహాయ వసతిగృహ సంక్షేమ అధికారి శ్రీరామ్ పర్యవేక్షణలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 100 మీటర్ల పరుగుపందెం పోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పశుగణన ప్రారంభం

ఊర్కొండ, నవంబర్ 15 : మండలంలోని ముచ్చర్లపల్లిలో మండల పశువైద్యాధికారి రాజేశ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పశుగణన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నిగ్రామాల్లో పశుగణన నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఉప్పునుంతలలో

ఉప్పునుంతల, నవంబర్ 15 : 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు స్థానిక పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి దీప్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

చారకొండ, నవంబర్ 15 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వర్క్‌షాప్‌ను మండల అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు జానకి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నా తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కొల్లాపూర్, నవంబర్ 15 : యువత సెల్‌ఫోన్లకు బానిసకాకుండా ఉపాధినిచ్చే కోర్సుల్లో శిక్షణ పొందాలని రత్నగిరి ఫౌండేషన్ ట్రస్టీ జగన్‌మోహన్‌రావు అన్నారు. శుక్రవారం ఫౌండేషన్ కన్వీనర్ ధర్మతేజతో కలిసి డ్రోన్ పైలెట్ శిక్షణ పొందుతున్న యువతతో మాట్లాడారు. రానున్న కాలంలో సాంకేతిక ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కౌండిన్య మహర్షి జయంతి

గౌడ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 15 : మండలకేంద్రంలో శుక్రవారం కౌండిన్య మహర్షి జయంతిని జై గౌడ ఉద్యమ మండల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలాధ్యక్షుడు యుగంధర్‌గౌడ్ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు లింగస్వామి గౌడ్, మోహన్ గౌడ్, చక్రధర్ గౌడ్, నిరంజన్ గౌడ్, రమేశ్‌గౌడ్, పరుశురాంగౌడ్ ఉన్నారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 15 : తాటి, ఈత వన సమారాధన కాటమయ్య పండుగలు, కౌండిన్య జయంతిని గౌడ కుల సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

ఎంబీ చర్చిలో ఉజ్జీవ సదస్సు

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 15 : జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చిలో శుక్రవారం మహిళల ఉజ్జీవ సదస్సును నిర్వహించారు. పాస్టర్ సఫియా హాజరై ఏసుక్రీస్తు బోధనలను చదివి వినిపించారు. యేసు మార్గంలో నడువడం ద్వారా అంతా మంచి జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో చర్చి చైర్మన్ సంపత్‌కుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న పాస్టర్ సఫియా